సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవిని సన్మానిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

సాక్షి నెట్‌వర్క్: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు పండ్లు పంపిణీ చేశారు. మహబూబ్‌నగర్ పాత పాలమూరులోని జైభీమ్ చౌరస్తాలో జ్ఞాన నీలి మెరుపు బహుజన మహనీయుల శోభయాత్ర ఉమ్మడి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ, అన్నదానం ఏర్పాటుచేశారు.

■ దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగంలో సేవలందించిన నలుగురు మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఈఓ ప్రవీణ్‌కుమార్, సీఎంఓ బాలు, ఏఎంఓ శ్రీనివాస్, సైన్స్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో, పీయూలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి, చిత్రపటాలకు నాయకులు, అభిమానులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ మహబూబ్‌నగర్‌లోని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జిల్లా సగర సంఘం మాజీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, రజక సంఘం జాతీయ నాయకుడు నడిమింటి శ్రీనివాసులు, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కాశికపడి యువజన సంఘం నాయకులు కోమల్, బీసీ జర్నలిస్ట్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అశన్న ముదిరాజ్, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవిముదిరాజ్, రజక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాగన్న, జిల్లా అధ్యక్షుడు రాజు, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు పాల్గొన్నారు

■ మహబూబ్‌నగర్‌లోని కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవిని కలెక్టర్ విజయేందిరబోయి ఘనంగా సన్మానించారు.

■ కోయిల్‌కొండ, దేవరకద్ర, చిన్నచింతకుంట, మహమ్మదాబాద్, నవాబుపేట, మిడ్జిల్, రాజాపూర్, దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, పలుకార్యాలయాల్లో మండల అధికారులు, ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళురలర్పించారు.



మహబూబ్‌నగర్‌లోని జైభీమ్ చౌరస్తాలో..



దేవరకద్రలో..



అడ్డాకులలో..



సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సమాజ్ నాయకులు

గ్రామీణ క్రీడాకారులకు చేయూతనిస్తాం

• ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబుపేట: గ్రామీణ క్రీడాకారులకు మంచి అవకాశం కల్పించి వారికి చేయూతను ఇస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కోళ్లగుట్టతండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను ఆయన గిరిజన నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు క్రీడలతో పాటు అన్నిరకాలుగా చేయూతనిచ్చేందుకు ప్రజా పాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, నీల్యా, తులసీరాం నాయక్, శంకర్, హజిలాపూర్ భాస్కర్, కిషన్, ప్రకాష్, సునీల్ తదితరులున్నారు.



క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

స్టేషన్ మహబూబ్‌నగర్: నియోజవకర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి పేద విద్యార్థి చదువు మధ్యలో ఆగిపోకుండా మహబూబ్‌నగర్ విద్యానిధిని ఎమ్మెల్యే నూతన సంవత్సరంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యానిధికి తమవంతు సహాయం అందజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో నాయకులు కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ వైస్ షబ్బీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, క్రిస్టియన్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు శామ్యూల్ దాసరి, నాయకులు నవనీత, సహజ, ప్రవీణ్‌కుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న లక్ష్మణ్ యాదవ్, ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

■ హన్వాడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్, నాయకులు కలీం, షబ్బీర్, మాజీ ఎంపీటీసీ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గోవులకు పండ్లు వితరణ

హన్వాడ: చిన్నదర్పల్లి శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని శ్రీలక్ష్మీగోశాలలో ఎమ్మెల్యే యెన్నం జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గోవులకు పండ్ల వితరణ చేశారు. కృష్ణకుమార్‌గౌడ్, లతా శ్రీలక్ష్మణ్‌నాయక్, తిరుపతయ్య, నాగరాజు, ఆంజనేయులు, చందర్‌నాయక్, రమేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

మెగా వైద్యశిబిరం విజయవంతం

జడ్చర్ల టౌన్: మండలంలోని కిష్టారంలో శుక్రవారం ఏనుగొండ ఎస్వీఎస్ ఆస్పత్రి సహకారంతో శ్రీకృష్ణ యువజన సంఘం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. కార్డియాలజిస్ట్ డా.భరత్‌నందన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నివిభాగాలకు చెందిన డాక్టర్లు 300మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను అందజేశారు. 36మంది రక్తదానం చేశారు. యువజనసంఘ నాయకులు వెంకటేశ్ యాదవ్, శివ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మొక్కను అందజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రీనివాస్‌గౌడ్‌కు కేటీఆర్ సూచించారు.

విద్యానిధికి రూ.50వేలు విరాళం



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యానిధికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి తనవంతుగా రూ.50వేలు విరాళం అందజేశారు. శుక్రవారం కలెక్టర్ విజయేందిర బోయిని కలిసి రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచి ఆలోచనచేసి విద్యానిధిని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ స్పందించి తమవంతుగా విరాళాలు అందించాలని ఆయన కోరారు.

తండాను పంచాయతీగా మార్చాలని వినతి



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఉన్న శంకరాయపల్లి తండాను తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలని తండావాసులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తండాలను పంచాయతీలుగా మార్చారని, అదే సమయంలో శంకరాయపల్లి గ్రామంతో కలపి తమ తండాను గ్రామపంచాయతీగా మార్చారని వివరించారు. పంచాయతీ తీర్మాణం లేకుండానే తండాను మున్సిపాలిటీలో విలీనం చేశారని, ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు తమకు ఆలస్యంగా వస్తున్నాయని, అందుకే తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలని వారు కోరారు.

సత్యేశ్వర ఆశ్రమానికి ఫ్రిజ్, ఇన్వర్టర్ అందజేత



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌లో ఉన్న సత్యేశ్వర సేవా ఆశ్రమానికి అమెరికాకు చెందిన చికాగో తెలుగు అసోసియేషన్ రూ.50వేల విలువగల చెస్ట్ ఫ్రిజ్, ఇన్వర్టర్‌ను శుక్రవారం అందజేశారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ చికాగో(టీఏజీసీ) ఉదారంతో ఆశ్రమంలోని అభాగ్యుల కోసం ఫ్రిజ్, ఇన్వర్టర్లు అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు కొండూరి సంతోష్‌కుమార్ తెలిపారు. కొండూరు రాజయ్య, లావణ్య, ఆశ్రమ నిర్వాహకులు చిత్తనూరి ఈశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు సన్మానం



స్టేషన్ మహబూబ్‌నగర్: శబరిమలైకు వెళుతున్న జిల్లా కేంద్రానికి చెందిన ఏడుగురు అయ్యప్ప మాలధారుల(మణికంఠస్వాముల)ను శుక్రవారం స్థానిక కుమ్మరివాడిలో గురుస్వాములు పుట్టి సురేష్ చందర్, రాంచంద్రయ్య ఆధ్వర్యంలో ఏడ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నవయస్సులో అయ్యప్ప స్వామి దీక్షాధారణ చేయడం అభినందనీయమన్నారు. ఎంతో కఠోరమైన అయ్యప్ప దీక్ష చేయడం సాహసోపేత నిర్ణయమని అన్నారు.గురుస్వాములు బాలస్వామి, వెంకటేశ్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ

నవాబుపేట: మండలంలోని కొల్లూర్ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకీసేవ నిర్వహించి గ్రామ సమీపంలోని అయ్యప్ప పడిపూజను చేశారు. మండల కేంద్రంలో రాముస్వామి ఆధ్వర్యంలో పడిపూజను నిర్వహించారు.

ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు

నారాయణపేట: జిల్లాలోని పలుశాఖల అధికారులు తమ సొంత వాహనాలను వినియోగించుకుంటూ ప్రభుత్వం నుంచి రూ. 33వేల చొప్పున అద్దె పొందుతున్నారని శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో జరిగిన ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేసినట్లు ఉమ్మడి జిల్లా ఆల్ వెహికిల్స్ యూనియన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రజాదర్బార్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం చిన్నారెడ్డికి విన్నవించగా.. చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు పంపించినట్లు పేర్కొన్నారు.

క్రీడలకు పెద్దపీట

• ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మండలం డోకూర్‌లో ప్రేమ్ కుమార్, సంపత్‌కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్ పేరుతో క్రీడలను నిర్వహిస్తుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందు తుందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి అందరినీ అలరించి టోర్నీని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు అంజిల్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నేడు అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

భూత్పూర్: మండలంలోని పోతులమడుగు శివారులో గల ఇండోర్ మినీ స్టేడియంలో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అధికారులు, కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన పనులపై అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని అల్లీపూర్, చౌదర్‌పల్లి, కోడూర్, మాచన్‌పల్లి, మాచన్‌పల్లితండా, ఫతేపూర్, ఓబ్లాయిపల్లి గ్రామాల్లో ఇళ్లు నిరుపేదల నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తులను శనివారం నుంచి స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ సుందర్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పైగ్రామాలకు చెందిన నిరుపేదలు ఆధార్, రేషన్‌కార్డు, రెండు పాస్‌పోర్టు ఫొటోలను దరఖాస్తు ఫారంతో జత చేసి ఈనెల 4, 5, 6వ తేదీలలో సాయంత్రం 5గంటల లోపు మండల తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని ఇళ్లు లేని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దేవస్థాన, మార్కెట్ కమిటీ సభ్యులకు అభినందనలు

దేవరకద్ర: దేవరకద్ర మార్కెట్ కమిటీ, వీరప్పయ్యస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్లు, సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని మంత్రితో పాటు ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన దివ్యాంగులు

మహబూబ్‌నగర్ రూరల్: ఉదయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులు కలెక్టర్ విజయేందిరబోయిని శుక్రవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, నాగరాజు, వెంకటయ్య, పాతూరు నాగరాజు, పాండు, శంకర్, శివశంకరమ్మ ఉన్నారు.

సీడీఎంఏను కలిసిన మున్సిపల్ చైర్మన్



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: రాష్ట్ర పురపాలక శాఖ కమిషనర్ (సీడీఎంఏ) టీకే శ్రీదేవిని హైదరాబాద్‌లో శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి ఆమెను సన్మానించారు.

సమగ్ర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సమగ్ర శిక్షఅభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కో కన్వీనర్ శ్రీదేవి డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ధర్నాచౌక్‌లో సమగ్ర ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు ఆమె మద్దతు తెలిపారు. ఎన్నికల ముందు వారికిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్‌ఎంను కలిసిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ ఫోరం

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం నాయకులు శుక్రవారం రీజినల్ మేనేజర్(ఆర్‌ఎం) సంతోష్‌కుమార్‌ను కలిశారు. ఆర్‌ఎంను కలిసి పూలబొకె అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల బకాయిలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు, భగవంతు, నాగాంజనేయులు, లలితమ్మ, టీఎస్ఎస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, డేవిడ్ పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన స్థలం కేటాయింపు

• ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

జడ్చర్ల: స్థానిక కొత్తబస్టాండ్‌లో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు వివాదాస్పదంగా మారింది. శుక్రవారం ఆర్టీసీ అధికారులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని కేటాయించేందుకు కంట్రోలర్ చాంబర్ వద్ద కొలతలు వేశారు. దీంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా ఆర్టీసీ అధికారులు వ్యాపార దుకాణాలు(స్టాళ్లను) ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్‌ను వ్యాపార సముదాయంగా మార్చేస్తున్నారని, తమకు అసౌకర్యం కలుగుతుందన్నారు. ఇప్పటికే బస్టాండ్ లోపల పూర్తిగా పలు స్టాళ్లకు అనుమతి ఇచ్చారని, తాజాగా స్టేషన్‌మేనేజర్ విధులు నిర్వర్తించే చాంబర్‌ను కూడా తొలగించి అక్కడ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. దీంతో అటు మహబూబ్‌నగర్ వైపు ఇటు హైదరాబాద్, బెంగుళూరు వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రజలు కూర్చోడానికి సీట్లు, బెంచీలు ఏర్పాటుచేసేలా ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ చాంబర్ వద్ద స్టాల్ ఏర్పాటుచేస్తే విధులు నిర్వర్తించేందుకు అసౌకర్యంగా ఉంటుందని స్టేషన్ మేనేజర్ జయరాజ్ తెలిపారు. కొత్త బస్టాండ్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని కేటాయించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని ఆర్‌ఎం సంతోష్‌కుమార్ తెలిపారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతామన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ వెంకటాజీ



డైరీని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీని, క్యాలెండర్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరావు, సురేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీల్, బాబునాయుడు పాల్గొన్నారు.

■ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) క్యాలెండర్‌ను డీఈఓ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆసంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటనారాయణ, బాలుయాదవ్, శ్రీనివాస్, బాలయ్య, రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

■ స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూటీఎస్) క్యాలెండర్‌ను కలెక్టర్ విజయేందరి బోయి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రవీణ్‌కుమార్, ఆయూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఎంఈఓ వెంకటాజీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మొగులయ్య, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ కార్మికులకు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, ప్రశాంత్‌రెడ్డి, చైతన్యగౌడ్, జ్యోతికృష్ణారెడ్డి పాల్గొన్నారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని పార్కును మున్సిపల్ చైర్‌పర్సన్ సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.

రేపు జిల్లా కేంద్రంలో ముగ్గుల పోటీలు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): శ్రీకారం ఫౌండేషన్ పాలమూర్, ఆస్ట్రాల్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రేపు(ఆదివారం) జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరకాలనీ, లక్ష్మినగర్‌కాలనీ, తిమ్మసానిపల్లిలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీకారం ఫౌండేషన్ అధ్యక్షుడు శశిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరకాలనీలోని రాజరాజేశ్వరి గుడి, షిరిడి సాయిబాబ గుడిలో ఆదివారం ఉదయం 9.30గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని అన్నారు. ఆసక్తిగల మహిళలు పాల్గొనాలని ఆయన కోరారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం

• డీటీఓ శ్రీనివాసులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని డీటీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం డీటీఓ కార్యాలయంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్ట్ పర్సన్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించారు. కార్యరక్రమంలో ఏటీఓ తాజాజీ, ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామదాసు, ప్రధాన కార్యదర్శి నరసింహ, కోశాధికారి మృత్యం, జయరాజు, రాములు, కార్యదర్శి లక్ష్మన్, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కృష్ణకుమార్ పాల్గొన్నారు.



ఆల్ పెన్షనర్స్, రిటైర్ట్ పర్సన్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న డీటీఓ శ్రీనివాసులు, నాయకులు



మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

మహబూబ్‌నగర్	మహ్మద్ తౌసిఫ్ అలీ	- 73969 95582
కోస్గి	కె. రమేష్	- 99486 98552
జడ్చర్ల	సి. ఆంజనేయులు	- 80966 88450

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9951602829

	- 90102 34478
కేశవులు	- 90105 22215
శ్రీశైలం	- 97051 35557
వెంకటయ్య	- 90108 69797